క్లుప్తంగా

'కార్పొరేట్ పాఠశాలలతో అధికారుల కుమ్మక్కు'

బోథ్: కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలతో అధికారులు కుమ్మక్కు అయ్యారని జిల్లా ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడు సుమేర్ పాషా ఆరోపించారు. మండలంలోని పొచ్చర సెయింట్ థామస్ పాఠశాలలో పుస్తకాలను అధిక ధరలకు విక్రయిస్తున్నారని మండిపడ్డారు. గురువారం పాఠశాలలకు వెళ్లీ నిలదీయగా సమాధానం చెప్పడం లేదన్నారు. ఈ విషయం అధికారులకు తెలియజేసినా.. పట్టించుకోవడం లేదన్నారు. పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఉద్యానవనం ప్రారంభం



ప్రారంభిస్తున్న అధికారులు, నాయకులు

బోథ్: మండలంలోని సొనాల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల పరిషత్ నిధులతో నిర్మించిన పార్కును జిల్లా వైద్యాధికారి రాథోడ్ నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఎంపీపీ తుల శ్రీనివాస్‌లు గురువారం ప్రారంభించారు. కేసీఆర్ పార్కుగా నామకరణం చేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో పీడీ కిషన్, పీఏసీఎస్ చైర్మన్ ప్రశాంత్, శ్రీధర్ రెడ్డి, సర్పంచులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఇచ్చోడ: మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట గురువారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఏనుగు కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. మండల కేంద్రంలో నిర్మల్ బైపాస్ నుంచి ఆదిలాబాద్ బైపాస్ వరకు సెంట్రల్ లైటింగ్, డివైడర్, రోడ్డు నిర్మాణం కోసం సీఎం కేసీఆర్, మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి రూ 13 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు మోహరాజ్ అహ్మద్, రాథోడ్ ప్రకాశ్, ముస్తాఫా, దాసరి భాస్కర్, వెంకటేశ్, అబ్దుల్ రషీద్, రాథోడ్ ప్రవీణ్, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

'కార్మికుల సమస్యలు పరిష్కరించాలి'



మాట్లాడుతున్న జగన్‌సింగ్

ఎదులాపురం: ప్రజా, కార్మిక సమస్యలు పరిష్కరించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్‌సింగ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సమాఖ్య భవనంలో గురువారం నిర్వహించిన ఐఎఫ్‌టీయూ జిల్లా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమస్యలతో కార్మికులు, ప్రజలు సతమతం అవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలు నిర్వహించడం విడ్డూరంగా ఉందన్నారు. గ్రామ పంచాయితీ, మున్సిపల్, మిషన్ భగీరథ, బీడీ, భవన నిర్మాణ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని పోరాడుతున్నా.. పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సుభాష్, కోశాధికారి నితిన్, విట్టల్, సురేందర్, రఫీక్ పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని గ్రామదేవతలకు బోనాలు



బోనాలతో వస్తున్న మహిళలు

బోథ్: మండలంలోని పొచ్చర గ్రామంలో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో గురువారం గ్రామ దేవతలకు బోనాలు సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని మొక్కుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంటలు సమృద్ధిగా పండి, సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు.

విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

నార్నూర్: మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఎర్తింగ్ తీగ తగిలి మండల కేంద్రంలోని ఆడే అశ్విన్‌కు చెందిన ఆవు మృతి చెందింది. ఆవు విలువ రూ. 50,000 వరకు ఉంటుందని, అధికారులు స్పందించి నష్టపరిహారం అందించాలని వేడుకుంటున్నాడు.



సిరికొండలో..



ఇచ్చోడ: నివాళులర్పిస్తున్న నాయకులు



బోథ్: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బాపురావు

అమరవీరులకు ఘన నివాళి

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా గురువారం ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అమరువీరుల త్యాగాలను స్మరించుకుంటూ నివాళులర్పించారు. బేల ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రావుత్ మనోహర్, బోథ్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అమరవీరుల స్థూపానికి ఘన నివాళులర్పించారు.

– సాక్షి నెట్‌వర్క్



కైలాస్‌నగర్: కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న జెడ్పీ సీఈవో, జెడ్పీటీసీలు



ఇంద్రవెల్లి: మౌనం పాటిస్తున్న అధికారులు



తాంసి: మౌనం పాటిస్తున్న అధికారులు



ఆదిలాబాద్‌టౌన్: పాలిటెక్నిక్ కళాశాలలో..



నార్నూర్: నివాళులర్పిస్తున్న ఎంపీపీ, అధికారులు



బేల: ఎంపీడీవో కార్యాలయంలో..



నేరడిగొండ: ఎంపీడీవో సమావేశ మందిరంలో..



తలమడుగు: నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ



ఉట్నూర్‌రూరల్: మౌనం పాటిస్తున్న అధికారులు

కేంద్ర నిధులతోనే రాష్ట్రం అభివృద్ధి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్



బీజేపీ పథకాలను వివరిస్తున్న పాయల్ శంకర్

జైనథ్: కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ అన్నారు. గడప గడపకూ బీజేపీ కార్యక్రమంలో భాగంగా గురువారం జైనథ్ మండలం నిరాలలో పర్యటించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ పాలన, ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్మికులకు, రైతులు, మధ్యతరగతి కుటుంబాల వారి కోసం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, ఫసల్ బీమా వంటి పథకాలను ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. దళితబంధు పేరుతో దళితులను, గిరిజనబంధు పేరుతో గిరిజనలకు సీఎం కేసీఆర్ మోసం చేస్తున్నారని ఆరోపించారు. నిరుద్యోగ భృతి ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. కార్యక్రమంలో నాయకులు రాందాస్, బోయ చంద్రకాంత్, రాకేశ్, పోతరాజు రమేశ్, ప్రతాప్, సత్యనారాయణ, వినోద్, ధోని జ్యోతి, రత్నాకర్ రెడ్డి, రతన్ రెడ్డి, ముకుందరావు పాల్గొన్నారు.

బేల మండలాన్ని పట్టించుకోని ఎమ్మెల్యే

బేల: ఓట్లు రావని తెలిసి ఎమ్మెల్యే జోగు రామన్న బేల మండలాన్ని పట్టించుకోవడం లేదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ విమర్శించారు. గురువారం మండలంలోని సాంగిడిలో గడప గడపకూ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. అభివృద్ధి కాంట్రాక్టర్‌ల ఇండ్లలో, బీఆర్ఎస్ నాయకుల కుటుంబాల్లో మాత్రమే జరిగిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి బాటలో నడిచాయన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దత్తా నిక్కమ్, నాయకులు ఠాక్రే మురళీధర్, ఠాక్రే సందీప్, ప్రవీణ్, చిలుకూరి జ్యోతిరెడ్డి, వామన్, ధోని జ్యోతి, రత్నాకర్ రెడ్డి, విజయ్, రాము పాల్గొన్నారు.

'రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించాలి'



సిరికొండ: కరపత్రాలు పంచుతున్న నాయకులు



గుడిహత్నూర్: శాంతాపూర్‌లో..

గుడిహత్నూర్: ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిన బీఆర్ఎస్‌ను రానున్న ఎన్నికల్లో ఓడించాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ అన్నారు. గురువారం మండలంలోని శాంతాపూర్‌లో గడప గడపకూ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. దళితబంధు బీఆర్ఎస్ నాయకులకే దక్కిందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పతంగే బ్రహ్మానంద్, ఎంపీపీ భరత్, జాడి సుభాష్, లక్ష్మణ్ కేంద్రే, జగన్, రవి, సురేశ్ పాల్గొన్నారు.

సిరికొండ: మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు బోయిన్‌వాడ్ అమోల్ ఆధ్వర్యంలో కేంద్ర పథకాల గురించి ప్రజలకు వివరించారు. కేసీఆర్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో విఫమైందన్నారు. కార్యక్రమంలో నాయకులు భగవత్, అశీల మధుకర్, తానాజీ పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: గడప గడపకూ బీజేపీ కార్యక్రమంలో భాగంగా మండల బీజేపీ నాయకులు కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా కార్యదర్శి కొండేరి రమేశ్ మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ తొమ్మిది ఏళ్ల పాలనలో చేసిన అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో నాయకులు కొలిపాక రాజశేఖర్, రాజేశ్వర్, బొడ్డు కిరణ్, గాలి శ్రీకాంత్, రాథోడ్ శేషరావు, వెంకటేశ్, లింగన్న పాల్గొన్నారు.

అన్నదాతలు బిజీబిజీ..



సిరికొండ మండలంలో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. గురువారం చేలలో విత్తనాలు వేసే పనిలో రైతులు నిమగ్నమయ్యారు. వారం క్రితమే చేలను చదును చేసుకొని వర్షం కోసం ఎదురుచూస్తున్న రైతులు బుధవారం కురిసిన వర్షంతో సంతోషంతో విత్తనాలను విత్తుకున్నారు.

– సిరికొండ

ఘనంగా జెడ్పీ చైర్మన్ జన్మదిన వేడుకలు

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన జన్మదిన వేడుకలను గురువారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న, మాజీ ఎంపీ గొడం నగేశ్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, దుర్గం శేఖర్, జోగు మహేందర్, సురేందర్ రెడ్డి హాజరయ్యారు. కేక్‌కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు.

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ జన్మదిన వేడుకలను గురువారం జిల్లా పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సీఈవో గణపతి, జెడ్పీటీసీలు, కార్యాలయ ఉద్యోగులతో కలిసి కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీలు రాజు, వనిత, అరుంధతి, డిప్యూటీ సీఈవో రాథోడ్ రాజేశ్వర్, పీఆర్ ఈఈ మహావీర్, డీఈ శివరాం, సూపరింటెండెంట్ సుధాకర్ పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ

ఇంద్రవెల్లి: ఆదిలాబాద్ జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ జన్మదినం సందర్భంగా ఆయన అభిమానులు గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో నాయకులు మహ్మద్ జునైద్, సత్యానంద్, బాబారావ్, మీర్జా సుఫీయన్, నాగరాజ్, సురాజ్, లేతు, ఆడే ప్రేం పాల్గొన్నారు.



జెడ్పీ చైర్మన్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే రామన్న

చెక్కు పంపిణీ

బోథ్: మండలంలోని సొనాల గ్రామానికి చెందిన తడిగొండ నర్సయ్య అనే వ్యక్తికి మంజూరైన రూ. 25 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును సర్పంచ్ సదానందం అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగామణి, ఏఎంసీ డైరెక్టర్ అమృత్ రావ్, పంచాక్షరి, సోమన్న పాల్గొన్నారు.

భూమిపూజ

సిరికొండ: మండలంలోని రిమ్మ గ్రామంలోని పంచాయతీ భవన నిర్మాణానికి ఎంపీపీ పెందుర్ అమృత్‌రావు గురువారం భూమిపూజ చేశారు. సర్పంచ్ పెందుర్ అనిల్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీకి భవనం లేక చాలా ఇబ్బంది పడ్డామన్నారు. భవనం మంజూరు కావడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో గ్రామ పటేళ్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

జైనథ్: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని బీజేపీ నాయకులు కంది శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం గడప గడపకూ కాంగ్రెస్.. పల్లెపల్లెకు శ్రీనన్న కార్యక్రమంలో భాగంగా పిప్పర్‌వాడ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా రైతు, యూత్ డిక్లరేషన్‌ల గురించి ప్రజలకు వివరించారు. ఇంటింటికీ తిరుగుతూ.. కరపత్రాలు పంపిణీ చేశారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అధికారంలోకి వస్తే ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. అనంతరం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

'ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్'

బోథ్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో సీఎం కేసీఆర్ ప్రజలను మోసం చేస్తున్నారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోమాస శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. పీసీసీ సభ్యులు వన్నెల అశోక్, నియోజకవర్గ కోఆర్డినేటర్ పసుల చంటి, ఆడే గజేందర్, నరేశ్ జాదవ్, కొమరం కోటేశ్, వసంత్ జాదవ్, మహమూద్ ఖాన్, మల్లెపూల సత్యనారాయణ పాల్గొన్నారు



కరపత్రాలు పంపిణీ చేస్తున్న కంది శ్రీనివాస్‌రెడ్డి

కాంగ్రెస్‌తోనే సమస్యలు పరిష్కారం

తాంసి: కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మునిగెల నర్సింగ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఐఎన్‌టీయూసీ సమావేశం నిర్వహించారు. తాంసి, భీంపూర్ మండలాల ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడిగా కేమ హన్మండ్లు, నరేశ్ యాదవ్‌లను ఎన్నుకొని నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు వన్నెల అశోక్, కొడాల సంతోశ్, చిన్నరాం రెడ్డి, బుజ్జన్న, గంగారెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

పరామర్శ

ఉట్నూర్‌రూరల్: మండలంలోని ఉమ్రి గ్రామ సర్పంచ్ రాథోడ్ విఠల్ తండ్రి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా.. మండల ప్రజాప్రతినిధులు పరామర్శించారు. ఇందులో ఎంపీపీ జైవంత్‌రావు, మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రషీద్, బలిరాం నాయక్, ముకుంద్, నారాయన్, సత్తన్న, పాండురంగ్ ఉన్నారు.

తలమడుగు: మండలంలోని పల్లి(కె) గ్రామానికి చెందిన ఆత్రం అర్జున్ కుమార్తె ఆత్రం వెంకటమ్మ ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మాజీ కమిషన్ సభ్యురాలు కుర్రం నీలాదేవి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె వెంట రమేశ్, పెందూర్ లక్ష్మణ్ రావు, తదితరులు ఉన్నారు.

నేరడిగొండ: మండలంలోని కుమారి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నంది అడెల్లు మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర లెక్చరర్ల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ గురువారం ఆయన నివాసానికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డోకుర్ భోజన్న, అర్జున్, గంగన్న, నాయుడి ప్రశాంత్, అల్లం అభిలాష్, మందుల సాయి కిరణ్, ఆకుల రాజశేఖర్, సుధీర్ ఉన్నారు.

సన్మానం

కైలాస్‌నగర్: ధర్మ సమాజ్ పార్టీ ఆదిలాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థిగా అగ్గిమల్ల గణేష్ మహరాజ్‌ను ప్రకటించడంపై జిల్లా డాన్స్ అసోసియేషన్, డాన్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం సత్య డ్యాన్స్ అకాడమీలో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు భీమేష్, సతీశ్, అమూల్, చిట్టి, గజానన్ గౌడ్, సత్య ప్రవీణ్ ,మహేశ్, సాగర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఎక్కడి సమస్యలు అక్కడే

- పరిష్కారానికి నోచుకోని వైనం
- నేడు మండల సర్వసభ్య సమావేశం



తహసీల్దార్‌కు సమస్యలు విన్నవిస్తున్న బీసీ నాయకులు

తలమడుగు: మండలంలో మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశంలో చర్చించే సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. మండల తహసీల్దార్ కార్యాలయానికి పక్క భవనం లేక ప్రజలు, అధికారులు ఇబ్బంది పడుతున్నారు. ఐకేపీ కార్యాలయంలో కొనసాగుతోంది. పక్క భవనం నిర్మించాలని ఏడాదిగా విన్నవిస్తున్నా.. సమస్యలు పరిష్కారం కావడం లేదు.

- రబీ సీజన్‌లో సాగు చేసిన జొన్న, మొక్కజొన్న పంటలు వడగండ్ల వర్షాలకు 1200 ఎకరాలలో నష్టపోవడం జరిగింది. వ్యవసాయాధికారులు గ్రామాల్లో పంట సర్వే నిర్వహించారు. కానీ ఇప్పటివరకు రైతులకు పరిహారం అందలేదు.
- అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనుల కోసం నిత్యం వందల మంది వస్తుంటారు. కనీసం మండల కేంద్రంలో బస్టాండ్ లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.
- బీసీల కుల వృత్తుల వారికి లక్ష రూపాయల పరిహారం అందజేస్తామని ప్రకటించడంతో ఆన్‌లైన్ సర్వర్ పనిచేయక కొంతమంది దరఖాస్తులు చేసుకోలేక నష్టపోయారు. అన్ని కులాలకు లక్ష రూపాయల పరిహారం అందించాలని కుల సంఘాల నాయకులు కోరుతున్నారు.
- ఆర్టీసీ అధికారులు గ్రామాలకు బస్సు నడపడంలో విఫలమవుతున్నారు. బస్సు సౌకర్యం లేక ప్రైవేట్ వాహనాలలో ప్రయాణం సాగిస్తున్నారు.
- సుంకిడి గ్రామంలో ఫైర్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని మండల వాసులు కోరుతున్నారు. అయినా అడుగులు ముందుకు పడడం లేదు.
- మండల విద్యాధికారి ఇన్‌చార్జిగా కొనసాగుతున్నారు. దీంతో మండలంలో పర్యవేక్షణ లేక విద్యా వ్యవస్థ కుంటుపడుతోంది.
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు నత్తనడకన సాగుతున్నాయి. వర్షాలు కురిస్తే పనులు నిలిచిపోయే అవకాశం ఉంది.
- బరంపూర్ ప్రాథమిక పాఠశాలలో మనఊరు.. మనబడి కార్యక్రమంలో తరగతి గదుల నిర్మాణం పనులు నాసిరకం జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల ఈదురు గాలులకు స్లాబ్‌పై చెట్టు కొమ్మ పడడంతో స్లాబ్ కులిపోయింది.

మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశానికి మండల అధికారులు పూర్తిస్థాయిలో హాజరుకావకపోవడంతో తూతూ మంత్రంగా సమావేశం నిర్వహిస్తున్నారు. ఈసమావేశానికి అయిన అధికారులు హాజరవుతారో చూడాలి.

పల్లెల అభివృద్ధికి మరింత కృషి



పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాపురావు

నేరడిగొండ: పల్లెల అభివృద్ధికి బీఆర్ఎస్ మరింత కృషి చేస్తుందని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. గురువారం మండలంలోని ఆరెపల్లిలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వచ్చాక చిన్నచిన్న పల్లెలు, గూడెలను గ్రామపంచాయతీలుగా చేసి అభివృద్ధి చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, వడూర్ ఎంపీటీసీ అంబేకర్ పండరి, తిత్రే నారాయణ సింగ్, అల్లూరి శివారెడ్డి, ఏలేటి రవీందర్ రెడ్డి, రాథోడ్ కమల్ సింగ్, ఆడె రవిందర్, సాబ్లే ప్రేమ్‌సింగ్ పాల్గొన్నారు.